జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండలం రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 31 మే 2026 సంపుటి : 16 సంచిక : 308 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ముష్కిన్ చెరువు ఆక్రమణలపై

# హైడ్రా కొరడా



- 52.20 ఎకరాల విస్తీర్ణంలో ముష్కిన్ చెరువు
- చెరువు మధ్యలో నుంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కొట్టేసి యత్నం
- చెరువులో నిర్మించిన అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేత
- 5,500 కోట్ల విలువ చేసే భూమిని కాపాడిన హైడ్రా
- చెరువు ఎఫ్టీల్ హద్దులు నిర్ధారించి, ఫెన్సింగ్ వేసిన హైడ్రా





## ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడమే

# టీఆర్ఎస్ లక్ష్యం

- మొయినాబాద్‌లో టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణకు భారీ స్పందన
- అధికారంలోకి రాగానే 111 జీవో రద్దు చేస్తామని కవిత హామీ
- రైతులు, భూ యజమానుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది
- యువతకు ఉద్యోగాలు.. స్వయం ఉపాధికి గ్యారంటీ లేని రుణాలు
- మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తాం
- చిలుకూరు బాలాజీ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- సురంగల్‌లో బస్ షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ చేసిన కవిత
- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా బీసీ అధ్యక్షులు కుమ్మరి శివకుమార్





**మొయినాబాద్, మే 30 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడమే తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ప్రధాన ధ్యేయమని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్ చౌరస్తాలో జరిగిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమెకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై పార్టీ పట్ల తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవిత, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా ప్రజలు ఆశించిన స్థాయిలో సంక్షేమ ఫలాలు అందలేదని అన్నారు. తెలంగాణ హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రక్షణ సేన రాజకీయ ప్రత్యామ్నాయంగా ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ విధానాలు రూపొందిస్తున్నామని చెప్పారు. చేవెళ్ల, మొయినాబాద్ ప్రాంతాలకు అత్యంత కీలకమైన 111 జీవోను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని స్పష్టం చేశారు. జీవో కారణంగా రైతులు, భూ యజమానులు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారానికి టీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. యువతకు లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధి కోసం రూ.2 లక్షల నుంచి భారీ మొత్తంలో ఎలాంటి గ్యారంటీ లేకుండా రుణాలు అందించే విధానాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. మహిళల అభ్యున్నతి, ఆడబిడ్డల భవిష్యత్తు, విద్య, ఉపాధి, భద్రత అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కార్యక్రమానికి ముందు కవిత చిలుకూరు బాలాజీ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సురంగల్ గ్రామంలో టీఆర్ఎస్ నాయకుడు గాండ్ల సంతోష్ కుమార్ స్వంత నిధులతో నిర్మించనున్న బస్ షెల్టర్‌కు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా బీసీ అధ్యక్షులు కుమ్మరి శివకుమార్, కుమ్మరి శివశంకర్, బేగరి రాజు, మహమ్మద్ అన్వర్ ఖాన్, షేక్ మహమ్మద్ నూర్ భాయ్, మేకగూడెం బిక్షపతి, సంగేరి నగేష్, కుమ్మరి జనార్ధన్, బి. సురేందర్ రెడ్డి, గౌండ్ల సురేష్ గౌడ్, గౌరవ్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నమంగళారం--గోపులారం

## బ్రిడ్జ్ పనులకు మంత్రి సీతక్క హామీ

- పెండింగ్ బిల్లుల మంజూరుకు అధికారులకు ఆదేశాలు
- చిన్నమంగళారం సీసీ రోడ్ల పనులు వెంటనే ప్రారంభించాలని సూచన



**మొయినాబాద్ :మే 30( ప్రజా జ్యోతి)**

చిన్నమంగళారం నుంచి గోపులారం వరకు నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పనులను తక్షణమే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చిన్నమంగళారం గ్రామ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల సమస్యలను ఓర్పుగా విన్న మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. బ్రిడ్జ్ నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో బ్రిడ్జ్ నిర్మాణ పనులు వేగవంతం కానున్నాయని గ్రామ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా చిన్నమంగళారం గ్రామానికి ఇప్పటికే మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను కూడా వెంటనే ప్రారంభించాలని మంత్రి సీతక్క అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అవిశిపేట ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యులు కోసికె బిక్షపతి, వల్లూరి రమేష్, గన్నేపాగ పాండు, మాజీ సర్పంచులు బాలమణి రాములు, వాసుదేవులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి. గోపాల్ రెడ్డి, పి. శ్రీకాంత్ రెడ్డి, పి. బిక్షపతి గౌడ్, ఎన్. శివశంకర్, కె. ప్రసాద్‌తో పాటు చిన్నమంగళారం గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీసీపీఎల్ క్లబ్ లీగ్ చాంపియన్‌గా వైకింగ్స్ పీసీ



**హైదరాబాద్, మే 30 (ప్రజా జ్యోతి) :** నగరంలో పది వారాల పాటు సాగిన సీసీపీఎల్ క్లబ్ లీగ్ హైదరాబాద్ టోర్నీలో వైకింగ్స్ పీసీ చాంపియన్‌గా నిలిచిందని సెంటర్ కోర్ట్ స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సహ వ్యవస్థాపకులు యశ్వంత్ బియ్యాల, విక్రాంత్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నగరంలోని క్రాస్‌కోర్ట్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన ఫైనల్లో వైకింగ్స్ పీసీ 4–0 తేడాతో పెంగ్విన్ పీసీపై ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుందని తెలిపారు. కాన్ఫరెన్స్–ఎ ఫైనల్లో పెంగ్విన్ పీసీ 4–2తో డీఆర్‌సీ స్పోర్ట్స్ ఫౌండేషన్ను ఓడించి ఫైనల్ చేరగా, కాన్ఫరెన్స్–బి ఫైనల్లో వైకింగ్స్ పీసీ 3–3తో బిల్డ్ క్రూతో సమంగా నిలిచి, గేమ్ బ్రేకర్‌లో 25–22తో గెలిచి టైటిల్ పోరుకు అర్హత సాధించిందని తెలిపారు. ఈ లీగ్‌లో 350 మందికిపైగా ఆటగాళ్లు పాల్గొనగా, 92 మంది మహిళలు ఉన్నట్లు చెప్పారు. 220కిపైగా మ్యాచ్‌లు నిర్వహించగా, 8 వేల మందికిపైగా క్రీడాభిమానులు వీక్షించారని తెలిపారు.

## మణికొండలో జలమండలి టాంకర్ డ్రైవర్ పై దాడి

– డ్రైవర్ సాయి మణికంఠకు రక్త గాయాలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):** జలమండలి వాటర్ ట్యాంకర్ డ్రైవర్ పై దాడి చేసిన ఘటన నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండలో చోటుచేసుకుంది. మణికొండ క్వార్టర్స్ ప్రాంతంలో ట్యాంకర్ డ్రైవర్ సాయి మణికంఠ బుకింగ్ నంబర్ ఆధారంగా నమోదైన అడ్రస్ కు నీటిని సరఫరా చేసేందుకు వెళ్లాడు. అయితే, నీటి కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా మరో ప్రాంతంలో నీళ్లు పోయాలని కోరాడు. దీనికి డ్రైవర్ నిరాకరిస్తూ జలమండలి నిబంధనల ప్రకారం కేటాయించిన అడ్రస్ లోనే నీటిని సరఫరా చేస్తా మని స్పష్టం తెలిపాడు. ఈ విషయమై ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి తీవ్ర వాగ్వాదానికి దారితీసింది.




ఈ క్రమంలో నీటిని బుక్ చేసుకున్న వ్యక్తి డ్రైవర్ సాయి మణికంఠపై ఒక్కసారిగా దాడి చేశారు. ఈ దాడిలో డ్రైవర్ ముఖానికి తీవ్ర గాయాలై రక్తస్రావమైంది. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గొడవను అదుపులోకి తెచ్చారు. జలమండలి ట్యాంకర్ డ్రైవర్పై దాడి జరగడం దురదృష్టకరమని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## అన్నదానంతో సేవాభావం

– హనుమాన్ ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం



**చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):** ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప పుణ్యకార్యం మరొకటి లేదని చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, సీనియర్



నాయకుడు సోలిపురం బల్వంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణంలోని వెంకటేశ్వరస్వామి పుష్కరిణి (గుండం) వద్ద గల హనుమాన్ ఆలయంలో శనివారం చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని దానాల కంటే అన్నదానమే గొప్పదని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ద్వారా లభించే ఆత్మసంతృప్తి మరే ఇతర దానం ద్వారా దక్కదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, సేవాభావంతో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని చాటుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైన మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, గుడిమల్కాపూర్ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ డైరెక్టర్ యాదగిరి, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, శర్వలింగం, జే. మల్లేష్, వెంకటేష్ గౌడ్, కృష్ణ గౌడ్, హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, బాల్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి 30 వేల రూపాయల ఫ్యూనరల్ అసిస్టెంట్



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 30 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న ఈ.సుధాకర్(55) శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ 1993 బ్యాచ్( నల్లగొండ) కు చెందిన సుధాకర్ ప్రస్తుతం సూర్యాపేట పట్టణంలో తన భార్యా పిల్లలతో కలిసి నివసిస్తున్నాడన్నాడు.సుధాకర్ భౌతిక కాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని, పోస్టుమార్టం అనంతరం వారి స్వగ్రామం సూర్యపేట జిల్లా మోతే మండలం బురకచర్ల గ్రామానికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ద్వారా 30 వేల రూపాయల ఫ్యూనరల్ అసిస్టెంట్ వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు.ఆయన మరణం పోలీసు శాఖకు సహచర ఉద్యోగులకు తీరని లోటని ఆయన క్రమశిక్షణ మృతుస్వభావిగా తోటి వారితో కలివిడిగా ఉంటూ అందరిని చిరునవ్వుల్లో ముంచెత్తే వారిని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఆయన మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని, ఆ భగవంతుడు వారికి మనో ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు ఆయన బాధాతప్త హృదయంతో నివాళులర్పిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

## ప్రైవేట్ ప్లాట్ల యజమానులను తయారుచేసే వ్యవస్థను నేను రద్దు చేయడం గర్వంగా ఉంది





– బాటసింగారం రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 30 (ప్రజాజ్యోతి):** ది బాటసింగారం రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ అబ్దుల్లాపూర్మెట్ 58వ మహాజన సభ సమావేశము శనివారం అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో లో గల బాటసింగారం రైతు సేవా సహకార సంఘం కార్యాలయం ఆవరణలో సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి అధ్యక్షతన 58వ మహాజన సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి జైపాల్ రెడ్డి సంఘానికి సంబంధించిన వార్షిక కార్యకలాపాలు తదితర అంశాలను రైతులకు నివేదించారు. అనంతరం మేనేజర్ జక్కుల ఐలేష్ 1-10-25 నుండి 30-4-26 వరకు సంఘ పరిపాలన నివేదికను నివేదించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ సంఘ సభ్యుల అవసరాల మేరకు గతంలో కంటే ఎక్కువ మొత్తంలో రుణాలను అందించాలని లక్ష్యంతో ఆ మొత్తాన్ని 15 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. వాస్తవంగా నిజమైన రైతులకు రుణాలు ఇవ్వాలని, కిరికిరి భూములు పనికిరాని ప్లాట్లు రుణాలు ఇవ్వడం జరిగిందని లోన్ పాలసీలో స్పష్టమైందన్నారు. గతంలో రైతు సేవా సహకార సంఘం అధ్యక్షులుగా పనిచేసిన విటల్ రెడ్డి, చేగూరి భరత్ కుమార్ పలు అవకతవకలకు పాల్పడ్డారని,ప్లాట్లు ఉన్న వారికంటూ రుణాలు మంజూరు చేశారని కానీ పొజిషన్లో ప్లాట్లు లేవన్నారు.నేటికి కూడా ఆ రుణాలు రికవరీ కాలేదు అన్నారు.ఓట్లు వేసి గెలిపించిన రైతులకు న్యాయం చేసేందుకు ప్రైవేటు ప్లాట్ ల వ్యక్తులను తయారు చేసే వ్యవస్థను తాను రద్దు చేయడం పట్ల గర్వంగా ఉందన్నారు. ప్లాట్లపై రుణాలు తీసుకున్న సొమ్మును తిరిగి ఏ విధంగా రికవరీ చేయాలనే ఆలోచనలో ఉండగా కొన్ని కారణాల వలన ఆ ప్రక్రియ ఆగిపోయిందని, అయినా కూడా ఒక్క రూపాయి కూడా వదిలే ప్రసక్తే లేదన్నారు. ఐదు ఆరుసార్లు జనరల్ బాడీ మీటింగ్ లో నిర్వహించిన మాజీ అధ్యక్షుడు విట్టల్ రెడ్డి ఒక్కసారి కూడా హాజరు కాలేదని, బ్యాంకు లోపల నిర్వహించే 11 ఎంసీ మీటింగులకు కూడా హాజరు కాలేదని నిబంధనల మేరకు మూడు మీటింగ్లకు హాజరు కాకుంటే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసే అవకాశం ఉందన్నారు. సిట్టింగ్ ఫీజు కూడా తీసుకోకుండా తన వద్దకు వచ్చే రైతులకు ఆ డబ్బులతో టీ బిస్కెట్లు ఇప్పించానన్నారు. అనంతరం మాజీ అధ్యక్షుడు చేగూరి భరత్ మాట్లాడుతూ తాను ఏ తప్పు చేయలేదని అర్హత ఉన్న వాళ్లకే న్యాయం చేశానన్నారు, ఇక్కడ చైర్మన్ లేడు నన్ను కొనసాగవద్దు అన్నారు. ఎవరి ఆదేశాల మేరకు లక్షల4.76 వేల రూపాయలు ఖర్చు పెట్టి అధికారం నీకు ఎవరు ఇచ్చారు దీనిపై సమాధానం రైతులకు చెప్పాలని మేనేజర్ ఐలేష్ పై విమర్శలు గుప్పించారు .అనంతరం రైతులు మాట్లాడుతూ ఆదర్శ రైతులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారని ప్రశ్నించగా మేనేజర్ ఐలేష్ సమాధానం ఇస్తూ డైరీ లోన్ తీసుకొని సకాలంలో చెల్లించిన రైతులను ఆదర్శ రైతులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనంతరం అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మేనేజర్ ఐలేష్ చేతుల మీదుగా ఆదర్శ రైతులకు శాలువాతో ఘనంగా సత్కరించి వారికి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్టు మండలం అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్టు సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం,ఇనాం గూడా సర్పంచ్ దేశారం రాఘవేందర్, మజీద్ పూర్ సర్పంచ్ శేఖర్,కవాడిపల్లి సర్పంచ్ కొలను ప్రసన్న లక్ష్మీ రవీందర్ రెడ్డి, ది బాటసింగారం రైతు సేవా సహకార సంఘం ఉపాధ్యక్షులు మల్లమ్మ జంగమయ్య యాదవ్, డైరెక్టర్లు గుండె బాల నర్సమ్మ, మొగుళ్ళ చిన్న యాదిరెడ్డి, పగిళ్ల బాల్రెడ్డి, బిజిలి బాల నర్సయ్య, గుంట శ్రీనివాస్ రెడ్డి, ఇటికేల మహేందర్ రెడ్డి, మేకల రాములు యాదవ్, చింతల లక్ష్మమ్మ, కందాడి మహిపాల్ రెడ్డి, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

– మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, మే 30 (ప్రజా జ్యోతి) :** గాంధీ భవన్ ప్రాంగణంలో ఉన్నటువంటి ఇందిరా భవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్, ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్ ఆధ్వర్యంలో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గశీ సమావేశంలో కార్యక్రమంలో బండి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లి నియోజకవర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్లను, అన్ని డివిజన్లకు అధ్యక్షులను, ఇతర అనుబంధ సంఘాల కమిటీలను



త్వరితగతిన ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సమావేశాన్ని ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ తెలియజేశారు. పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి సంస్థగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన సలహాలు సూచనలను సమావేశంలో వివరించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బి ఎల్ ఎ ల నియామకాలపై నిర్వహించిన సమావేశాలపై పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ పూర్తి స్థాయి నివేదికను అందించి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను అంద చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలి

-- భవన నిర్మాణ సంఘం రాష్ట్ర నాయకుడు నర్రా గిరి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మే 30 (ప్రజా జ్యోతి)** భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలని భవన నిర్మాణ సంఘం రాష్ట్ర నాయకుడు నర్రా గిరి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో శనివారం భవన నిర్మాణ సంఘం రాష్ట్ర నాయకుడు నర్రా గిరి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్రాగిరి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు అందరూ ప్రభుత్వం నుంచి ఇచ్చేటువంటి ఇన్సూరెన్స్ కార్మికులు అందరూ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులు



పనిచేస్తున్న సందర్భంలో ప్రమాదం జరిగి మరణిస్తే ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ప్రభుత్వ సంక్షేమ బోర్డు నుండి ఆ యొక్క ఆర్థిక సాయం అందుతుందని అన్నారు. కార్మికులు అనారోగ్యంతో సహజ మరణం చెందుతే 2 లక్షల రూపాయలు, కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో కానీ ఏదైనా ప్రమాదం జరిగి అంగవైకల్యం చెందుతే 5 లక్షల రూపాయలు వస్తాయి అన్నారు. కార్మికుల పిల్లల పెళ్లిళ్ల కోసం వివాహ ప్రోత్సాహం 30 వేల రూపాయలు, మహిళా కార్మికులు ప్రసూతి సహాయం 30 వేల రూపాయలు, కార్మికులు ప్రమాదం జరిగి హాస్పిటల్ లో వైద్య చికిత్స చేసుకునే సమయంలో చికిత్స సహాయం రోజుకు 300 రూపాయలు, కార్మికులు మరణిస్తే 30 వేల రూపాయలు ఈ యొక్క సౌకర్యాలని కార్మికులందరూ ప్రభుత్వం నుండి ఇచ్చేటువంటి ఇన్సూరెన్స్ కార్డులను చేయించుకోవాలని కోరారు.ప్రభుత్వ నుండి వచ్చినటువంటి ప్రతి పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రభ విలేకరి నెమ్మది వెంకటేష్ జన్మదిన వేడుకలు

ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్) ఆధ్వర్యంలో నిర్వహణ

**ఉప్పల్, మే 30,ప్రజా జ్యోతి :** ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్) ఆధ్వర్యంలో ఉప్పల్ ఆంధ్రప్రభ విలేకరి నెమ్మది వెంకటేష్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు సురేష్, ప్రవీణ్, ప్రశాంత్, సాంస్కృతిక కార్యదర్శి షేక్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొని నెమ్మది వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. జర్నలిజం రంగంలో







నెమ్మది వెంకటేష్ మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొని వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మీడియా రంగంలో నెమ్మది వెంకటేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# చెత్తను ఆపండి..గ్రామాలను రక్షించండి

- సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా అఖిలపక్షం నేతల పిలుపు
- జేఏసీ కమిటీ చైర్మన్ గా అంబటి ప్రభాకర్
- హాజరైన నియోజకవర్గస్థాయి నేతలు, కార్యకర్తలు
- అండగా ఉంటామని ప్రజలకు భరోసా
- భవిష్యత్తు పోరాటానికి ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఏర్పాటు




**కొత్తూర్ మే 30 (ప్రజా జ్యోతి):** చెత్తను ఆపండి..గ్రామాలను రక్షించండి అంటూ సిద్దాపూర్ ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా శనివారం జహంగీర్ పీర్ దర్గాలో చేపట్టిన అఖిలపక్ష సమావేశంలో నేతల నినాదమిది. కాంగ్రెస్,బిజెపి,సిపిఎం, ఎమ్మార్పీఎస్, ఎల్ హెచ్ పిఎస్, వివిధ ప్రజా సంఘాలతో కలిసి చేపట్టిన ఈ సమావేశంలో ముఖ్య నేతలు మాట్లాడారు. పార్టీ జెండాలు, కండువాలు పక్కనపెట్టి.. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారమే ఎజెండాగా పనిచేసేందుకు నేతలంతా ఐక్యంగా చేతులు కలిపారు. సమస్య పరిష్కారానికి ఎప్పుడైనా.. ఎక్కడికైనా వచ్చేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని ముక్తకంఠంతో భరోసా ఇచ్చారు. సిద్దాపూర్, పరిసర గ్రామాల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, తామంత అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం 75 మందితో జేఏసీ కమిటీని ఏర్పాటు చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఎవరెవరు ఏమన్నారంటే..

**శంకర్.. నీ ప్రయత్నం ఆపకు**
**( బిజెపి రాష్ట్రస్థాయి నేత అందే బాబయ్య)**

ఇది సిద్ధాపూర్ సమస్య మాత్రమే కాదు, ఇది నియోజకవర్గ సమస్య. ప్రజలకు నష్టం చేకూర్చే ఏకో టౌన్షిప్ వంటి ప్రాజెక్టులు ఏవి వచ్చినా అడ్డుకుంటాం. సోలిపూర్ డంపింగ్ యార్డ్ పరిస్థితి నాకు తెలుసు. అంతకంటే ఎక్కువ ప్రమాదకరమైంది ఈ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్. ప్రజలకు వ్యతిరేకంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే లారీలను తగలబెడతాం. డంపు యార్డ్ ఏర్పాటు విషయం ఎమ్మెల్యే శంకర్ కు తెలియదని అనుకుంటున్న. దీనిని అడ్డుకునేందుకు ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నాలను గమనిస్తున్నా .. శంకర్..! నీ ప్రయత్నం ఆపకు. నీ వెంట నేనున్నా.

**బీఆర్ఎస్ కలిసి వస్తుందని ఆశిస్తున్నా..**
**(బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి)**

ఏ ఎమ్మెల్యే కూడా తన నియోజకవర్గంలో చెత్త ప్రాజెక్టులు రావాలని కోరుకోడు. ఇది రాజకీయ కార్యాచరణ కాదు.. ఉద్యమ కార్యాచరణ. ఈ కమిటీతో బిఆర్ఎస్ కలిసి వస్తుందని ఆశిస్తున్నాను. సభ్యత్వంలో ఒక స్థానాన్ని వారి కోసం ఖాళీగా ఉంచండి. మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను.

**ప్రమాదంలో దర్గా భవిష్యత్తు**
**(కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డి)**

మతసామరస్యానికి ప్రతీక అయిన హజ్రత్ జహంగీర్ పీర్ దర్గాకు కిలోమీటర్ దూరంలో ఈ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన ఉంది. ఈ ప్రాజెక్టు వల్ల దర్గా భవిష్యత్తు అంధకారంలో పడనుంది. దుర్వాసన, కాలుష్యం, క్రిమి కీటకాల సంచారంతో భక్తుల రాక సన్నగిల్లుతుంది. ఫలితంగా దర్గా పై ఆధారపడి జీవిస్తున్న వందల కుటుంబాలు రోడ్డున పడుతాయి. పార్టీలతో సంబంధం లేకుండా పోరాటం చేద్దాం.

**రోగాలకు తలుపులు తెరిచినట్టే**
**(సిపిఎం నేత రాజు)**

ప్రపంచంలో ఏ కొత్త రోగం పుట్టుకొచ్చినా దానికి ద్వారాలు తెరిచేది మన దేశంలో కేరళ రాష్ట్రం. కొన్ని దేశాల్లో చెత్తను డంపు చేయకుండా సముద్రాల్లో పారవేస్తారు. అలల ద్వారా కొట్టుకు వచ్చిన ఈ చెత్త సముద్ర తీరాల్లో రోగాలను పుట్టిస్తుంది. అలాగే నియోజకవర్గంలో రోగాలు వ్యాప్తి చెందడానికి సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఒకటి చాలు. నగరంలోని జనం వీకెండ్ లో స్వచ్ఛమైన గాలి పీల్చుకునేందుకు పల్లెల్లోని గ్రామాలకు వస్తారు. ఈ ప్రాజెక్టు వల్ల వారికి అది కూడా లభించదు. విత్తన దశలోనే ఈ ప్రాజెక్టును అడ్డుకుంటేనే అందరికీ మంచిది.

**భవిష్యత్తు తరాలకు ముప్పు..**
**(ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్)**

డంపింగ్ యార్డ్ తో పరిసర ప్రాంతాలు కాలుష్యం అవుతాయి. భూములు బీడువారుతాయి. ప్రజలు తరచూ రోగాలకు గురవుతారు. సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాల కనుమరుగవుతుంది. పేద పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. భవిష్యత్తు తరాలకు భరోసా ఇవ్వాలంటే.. డంపింగ్ యార్డ్ ను అడ్డుకోవాల్సిందే.

**మనుషులకు విలువ ఉండదు**
**(సిపిఐ నేత ఎండి షకిల్)**

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో రూ. కోట్లు ఖర్చు చేసి కట్టుకున్న ఇల్లను దుర్వాసన భరించలేక చౌకగా అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అక్కడ నివసించే మనుషులకు సమాజంలో విలువ ఉండదు. యువత పెళ్లిళ్లకు ఆటంకం ఏర్పడుతుంది. జేఏసీ ఏర్పాటు చేసి మంచి పని చేశారు. సిపిఐ తరఫున నిత్య పోరాటంలో పాల్గొంటాం.

జేఏసీ కమిటీ చైర్మన్ గా అంబటి ప్రభాకర్
కమిటీ చైర్మన్ గా–అంబటి ప్రభాకర్ ముదిరాజ్, ట్రెజరర్ ఎల్లారం శేఖర్ రెడ్డి,దకన్వీనర్లు– గన్నేజు శ్రీధర్ చారి, సయ్యద్ సిరాజ్, బీస సాయిబాబా.కో–కన్వీనర్లు –కోళ్ల రవి నాయక్, రాంచందర్ నాయక్, చెన్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పెంటపల్లి నర్సింహ, SK ఖాజా. జనరల్ సెక్రటరీలు–పల్లావత్ శంకర్ నాయక్ , పెంటపల్లి రవి, నెనావత్ గోపాల్ నాయక్, కుమ్మరి గూడెం శ్రీశైలం, మామిడి అరవింద్ రెడ్డి, ఎమ్మి ప్రవీణ్, దేసాల రమేష్, పత్లవత్ రాజేష్ నాయక్, జేపాల్ నాయక్, బాలాజీ హరికృష్ణ చారి. లీగల్ అడ్వైజర్– జాఖ నస్రత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

**అడ్వైజర్లుగా..**

జండాగూడెం సుదర్శన్ గౌడ్, అమలాపురం నరసింహ గౌడ్, రాజు నాయక్, ఆగిరు రవికుమార్ గుప్తా, మర్రెడ్డి మల్లారెడ్డి, ఎర్రోళ్ల జగన్, లింగం నాయక్, బస్సు నాయక్, గోవింద నాయక్, కరోల్ల సురేందర్, ప్రతాప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎన్ మహేందర్ రెడ్డి, అంబటి కృష్ణయ్య, మంగలి రమేష్, బావండ్ల మాణిక్యం, రాశుల జంగయ్య, సయ్యద్ ఖాజా పాషా, అత్తాపూర్ మహేందర్ రెడ్డి. తదితరులను ఎన్నుకున్నారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష సమావేశం

- నిర్వహించిన జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్






**శేరిలింగంపల్లి, మే 30 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ శనివారం జోన్ పరిధిలోని ఇంజినీరింగ్ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ సర్కిళ్లు,వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఈ సమావేశంలో క్షుణ్ణంగా అంచనా వేశారు. సమీక్షలో చర్చించిన ముఖ్యాంశాలు...రోడ్ల అభివృద్ధి పనులు కొత్త రోడ్ల నిర్మాణం, పాత రోడ్ల మరమ్మతులు,బీటీ రోడ్ల పునరుద్ధరణ పనుల ప్రస్తుత స్థితి వర్షపు నీటి కాలువల ప్రాజెక్టులు.. స్టార్మ్ వాటర్ డ్రెన్ పనులు, వరద నివారణ చర్యల అమలు తీరు పార్కుల అభివృద్ధి... పార్కుల సుందరీకరణ, కొత్త పార్కుల ఏర్పాటు,ఆట వస్తువులు,వాకింగ్ ట్రాక్‌ల పనుల పురోగతి పౌర మౌలిక సదుపాయాలు.. కమ్యూనిటీ హాళ్లు,పబ్లిక్ టాయిలెట్లు, స్ట్రీట్ లైట్లు తదితర పనుల వివరాలు ఇతర ప్రజా ఉపయోగ పనులు.. జోన్ పరిధిలో చేపట్టిన వివిధ ప్రజోపయోగ ప్రాజెక్టుల స్థితిగతులు ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ మాట్లాడుతూ...అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు వేగవంతం చేయాలని, ప్రాజెక్టుల అమలులో పారదర్శకత పాటించాలని సూచించారు .పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.సమావేశంలో జోన్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అస్లీ లడాయ్ అబ్ శురూ హోగీ

జేఏసీ చైర్మన్‌గా అంబటి ప్రభాకర్ ఎన్నిక
దంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఉధృతం కానున్న ఉద్యమం



**కొత్తూర్ మే 30 (ప్రజా జ్యోతి):** సిద్ధపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానికులు చేస్తున్న ఉద్యమాన్ని మరింత వ్యవస్థీకృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని వర్గాల మద్దతుతో ఒక కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఏర్పాటయింది. ఈ జేఏసీ చైర్మన్‌గా అంబటి ప్రభాకర్‌ను అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అంబటి ప్రభాకర్ తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు నుంచి సిద్ధపూర్ ప్రజా పోరాటంలో ఒక కొత్త అధ్యాయం మొదలైందని..ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒక లెక్క, ఇప్పటినుంచి ఒక లెక్క అని అన్నారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని అధికారులు వెనక్కి తీసుకునే వరకు విశ్రమించేది లేదని, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. జేఏసీలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఉద్యమాన్ని ముందుండి నడిపించాలని ఆయన కోరారు. ఈ జేఏసీ ఏర్పాటు తో సిద్ధపూర్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటం మరింత వేడెక్కింది.

# మేధావుల నోరు నొక్కడం అహంకారమే

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ్ కుమార్
- ప్రొఫెసర్ నాగేశ్వరరావు అరెస్టుయత్నాన్ని ఖండిస్తున్నాం
- సమాజంలోని పరిణామాలు విశ్లేషించడం సహజమే
- అక్రమ అరెస్టులకు దిగడం రాజ్యాంగ విరుద్ధం



**యాచారం, మే 30 (ప్రజాజ్యోతి):** మేధావుల నోరునొక్కడం అహంకారమేనని ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు పై ట్రోల్ దాడి అరెస్ట్ యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, ప్రొఫెసర్ నాగేశ్వర్ పై అక్రమంగా కేసు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని ఏపీ పోలీసులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అక్రమ అరెస్టు ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అడ్డుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని వెంటనే జోక్యం చేసుకొని నాగేశ్వరరావుకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ విశ్లేషకులు సమాజంలో జరిగే పరిణామాలు తమకున్న సమాచారాన్ని బట్టి విశ్లేషించడం ప్రజా బాహుళ్యంలో సహజమన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడితే ప్రభుత్వాలు ప్రతిపక్షాలు వాటిని అర్థం చేసుకొని లోపాలను సరిదిద్దుకొని వ్యవహరించాలన్నారు. అక్రమ అరెస్టులకు దిగడం రాజ్యాంగం విరుద్ధమని తప్పు పట్టారు. తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని భయం భ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. నాగేశ్వరరావును అరెస్టు చేస్తే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.

## బహదూర్ పల్లి 294 డివిజన్ రోడ్ ప్యాచ్ వర్కులు పూర్తి స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు



**కుత్బుల్లాపూర్ మే 30(ప్రజా జ్యోతి):** వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా, గుంతలమయంగా ఉన్న రోడ్ల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రోడ్లను మరమ్మత్తులు చేయించవలసిందిగా అధికారులను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాదు యాదవ్ వారు సానుకూలంగా స్పందించి ఎక్కడైతే రోడ్లు గుంతల మయంగా ఉన్నాయో వాటి వెంటనే మరమ్మతులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అధికారులు తెలియజేయడం జరిగింది సహకరించిన అధికారులకు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## ఇందిరమ్మ క్యాంటీన్ దుస్థితిపై మండిపడ్డ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్





**కూకట్ పల్లి, మే 30 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్‌లో ఉన్న ఇందిరమ్మ క్యాంటీన్ తీవ్ర నిర్లక్ష్యానికి గురై, ఉన్న కంటేయినర్ తీసేసి గుడిసెలో నడపటం పట్ల మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చిన్న గుడిసెలో నడుస్తున్న క్యాంటీన్ పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాన్ని, అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రస్థాయిలో ఎండగట్టారు. కేసిఆర్ ప్రభుత్వంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఇక్కడి పేద ప్రజలకు, హమాలీల కోసం రూ. 5 లకే ఎంతో రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించామని, నేటి ప్రభుత్వం కేవలం పేర్లు మార్చడానికే ప్రాధాన్యత ఇచ్చింది తప్ప, కనీస నిర్వహణను పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. పేదల సంక్షేమం పట్ల ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఈ క్యాంటీన్ దుస్థితే నిదర్శనమని ఆయన విమర్శించారు. అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి క్యాంటీన్ కు షెడ్ వేయించి పరిసరాలను నిత్యం శుభ్రం చేయించాలని, పేదలకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిల్లా గోపాల్, నర్సింహా, అక్బర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,మే30 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని పడమటి తండాలో కాట్రవాత్ చక్రి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించడం జరిగింది.ఈ విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న పడమటి తండా సర్పంచ్ వి.శంకర్ మృతురాల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారికి దహన సంస్కారాల నిమిత్తం రూ.2వేల రూపాయలు తక్షణ సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి.రవి, కే.హనుమంతు నాయక్,కే.చత్రపతి,కే.పాండు,కే.చంద్రు,కొర్రా ఆనంద్, పీ.మేగ్య ,కే.గన్య,కే.దేవుల వసురామ్,బిచ్చపతి మరియు గ్రామ పెద్దలు నాయకులు తదితరులున్నారు.

## అంతర్జాతీయ సమీకృత మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమం జయప్రదం కావాలి.

- కోహెడగుట్ట శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో చిలుక ప్రత్యేక పూజలు.



**అబ్దుల్లాపూర్మెట్ మే30 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రానికి మణిహారంగా నిలువబోతున్న కోహెడ అంతర్జాతీయ సమీకృత మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేసి శంకుస్థాపన చేస్తారని ఈ కార్యక్రమం ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా దిగ్విజయంగా పూర్తి కావాలని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి తో కలిసి శనివారం గుట్టపై కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులకు మేలు చేసేందుకు తలపెట్టిన ఒక మంచి కార్యక్రమానికి ఆ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆశీస్సులు తమపై ఉండాలని వేడుకున్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్

- బెంగళూరు నుండి నాగపూర్ వెళ్తున్న విమానంలో సాంకేతిక లోపం
- విమానంలో 126 మంది ప్రయాణికులు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):** ఇండిగో విమానంలో సాకేతిక లోపం తలెత్తడంతో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయిన ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. శనివారం ఇండిగో విమానం 126 మంది ప్రయాణికులతో బెంగళూరు నుండి నాగపూర్ వెళ్తుండగా అభిమానంలో సాంకేతిక లోపం తలెత్తిందని విమానం పైలెట్ గుర్తించి శంషాబాద్ విమానాశ్రయంలోని ఏటీసీ అధికారులకు సమాచారం అందించారు. విమానాన్ని ల్యాండింగ్ చేసేందుకు ఏటీసీ అధికారులు అనుమతి ఇవ్వడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అవడంతో విమానంలో ఉన్న ప్రయాణికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## మీనాక్షి నటరాజన్ ను కలిసిన కొండ రవిగౌడ్



**శేరిలింగంపల్లి,మే 30 (ప్రజాజ్యోతి):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ నాయకురాలు,తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు,శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కొండా రవిగౌడ్ శనివారం గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ విస్తరణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేపడుతున్న పోరాటాలను కొండా రవిగౌడ్ ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిపారు.

## ఆడబిడ్డల ముఖంలో ఆనందం...
# ప్రతి ఇంటా కళ్యాణ వైభోగం...

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ...



**ఇబ్రహీంపట్నం మే 30 ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని... ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని పెంచే గొప్ప కార్యక్రమంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అభివర్ణించారు. మంచాల మండలానికి చెందిన 53మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు, ఆయన అందజేశారు. ఆడబిడ్డల వివాహం కష్టాలతో జరగకుండా, ఆనందోత్సాహాల నడుమ జరగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్లు పాండురంగారెడ్డి, హనుమంత్ రెడ్డి, ఎమ్మార్వో ప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, ఏ రాజు, సికిందర్ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఆర్ ప్రొఫెషనల్
## పల్లవికి తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు 2026




**శేరిలింగంపల్లి,మే 30 (ప్రజాజ్యోతి):** హెచ్ఆర్ కన్సల్టింగ్,రిక్రూట్‌మెంట్,టాలెంట్ మేనేజ్‌మెంట్లో విశేష సేవలకు వేతన హ్యూమన్ క్యాపిటల్ కన్సల్టింగ్' వ్యవస్థాపకురాలు,ప్రిన్సిపల్ కన్సల్టెంట్ అయినంపూడి పల్లవికి ప్రతిష్టాత్మక తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు 2026 లభించింది. ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో నేషనల్ ఎక్సలెన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేఫ్ నిలోఫర్ చైర్మన్ బాబూరావు, ప్రముఖ నటి హెబ్బా పటేల్ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. హెచ్ఆర్ కన్సల్టింగ్, రిక్రూట్‌మెంట్, టాలెంట్ మేనేజ్‌మెంట్, వర్క్‌ఫోర్స్ ట్రాన్స్‌ఫార్మేషన్‌లో ఆమె విశేష గుర్తింపు పొందారు. హెచ్ఆర్ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడంలో,సమర్థవంతమైన బృందాలను నిర్మించడంలో, స్థిరమైన వ్యాపార వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పల్లవి మాట్లాడుతూ... నేషనల్ ఎక్సలెన్స్ కౌన్సిల్ నుంచి ఈ గుర్తింపు పొందడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ప్రగతిశీల పని వాతావరణాన్ని నిర్మించడానికి, ప్రతిభను శక్తిమంతం చేయడానికి, సంస్థలు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహించడానికి ఈ అవార్డు నన్ను మరింత ప్రేరేపిస్తుంది అని పేర్కొన్నారు.

## అంగన్వాడీ నుంచే విద్యకు తొలి అడుగు

- మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి
- అమ్మ మాట--అంగన్వాడీ బాట' కార్యక్రమంలో విద్యారంభ్ సర్టిఫికెట్ల పంపిణీ



**చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):** చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల అంగన్వాడీ సెంటర్--1, 2లలో నిర్వహించిన



'అమ్మ మాట--అంగన్వాడీ బాట' కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, మనీషా అనంత్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదేళ్లు పూర్తి చేసుకుని ఒకటో తరగతిలో ప్రవేశించే చిన్నారులకు విద్యారంభ్ సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే మూడేళ్లు నిండిన చిన్నారులను కొత్తగా అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసి యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల విద్య, ఆరోగ్యం, పోషకాహారానికి బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేవతి, అంగన్వాడీ టీచర్లు ఉమ, ప్రవీణ, కుమారి, లక్ష్మి, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీకి వ్యతిరేకంగా
## సీఐటీయూ నిరంతర ఉద్యమం

- సీఐటీయూ మండల కన్వీనర్ సభావాట్ చందు
- మాల్ లో ఘనంగా సిఐటియు ఆవిర్భావ వేడుకలు



**యాచారం, మే 30 (ప్రజాజ్యోతి):** సిఐటియు ఆవిర్భావం నుంచి దోపిడీకి వ్యతిరేకంగా నిరంతరం ఉద్యమిస్తోందని సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ అన్నారు. సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాల్ లో సిఐటియు జెండాను ఆ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం చందు మాట్లాడారు. కార్మిక వర్గ ఐక్యత, హక్కుల పరిరక్షణ, సంక్షేమమే లక్ష్యంగా సీఐటీయూ గత 55 ఏళ్లుగా పోరాటాలు కొనసాగిస్తోందని చెప్పారు. 1970 మే 30న కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ, శ్రమజీవుల సంక్షేమం, దోపిడీకి వ్యతిరేక పోరాటాల లక్ష్యంతో సిఐటియు ఏర్పాటైందన్నారు. నాటి నుంచి దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ఆ సంఘటితరంగాల్లో పనిచేసే కార్మిక హక్కుల పరిరక్షణ, కార్మిక చట్టాల అమలుకు, ఉద్యోగ భద్రతకు సిఐటియు నిరంతరం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యువతలో ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మరక్షణ
# పెంపొందించలనే కర్ర సాము శిక్షణ తరగతులు

- గౌతమ్ ఎంటర్ప్రైజెస్ సంస్థ చైర్మన్ డాక్టర్ బాలరాజ్





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి)** యువతలో ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి, ఆత్మరక్షణ భావనలను పెంపొందించలనే లక్ష్యంతో కర్ర సాము శిక్షణ తరగతులను నిర్వహించినట్టు గౌతమ్ ఎంటర్ప్రైజెస్ సంస్థ చైర్మన్ డాక్టర్ బాలరాజ్ వెల్లడించారు. సంస్థ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా 200 మంది యువతీ,యువకులకు ఉచితంగా కర్ర సాము, కత్తి సాములో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ముగింపు కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. 200 మంది యువతి యువకులు తాము శిక్షణ పొందిన కర్ర సాము, కత్తి సాము విన్యాసాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. శిక్షణలో పాల్గొన్నా వారందరికీ సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజ్ మాట్లాడుతూ ..వేసవి కాలం సందర్భంగా



విద్యార్థులతో పాటు యువతీ యువకుల కోసం ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తాము ఊహించిన దానికంటే ఎక్కువ మంది ఈ శిక్షణలో పాల్గొన్నట్టు తెలిపారు. హైకోర్టు న్యాయవాది నరేష్ రెడ్డి,చార్మినార్ బాగ్ ఆర్ఎస్ఎస్ కార్యవాహ రంగా రామాంజనేయులు మాట్లాడుతూ భారతీయ యుద్ధ కలలు చరిత్ర ప్రస్తుత యువతకు ఎంతో అవసరం అన్నారు. సమాజ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో ప్రాముఖ్యమైందని ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. గౌతమ్ ఎంటర్ప్రైజెస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన వారితో పాటు వారి కుటుంబ సభ్యులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాయిబాబా కాలనీ
# సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- కాలనీ వాసులకు అండగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ -- డ్రైనేజీ, బీటీ రోడ్ల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ

**అల్వాల్, మే 30 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ అల్వాల్‌లోని సాయిబాబా కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ) ప్రతినిధులు, అధ్యక్షుడు మరియు కాలనీ పెద్దలు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ను కలిసి కాలనీలో నెలకొన్న పలు పౌర సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో సాయిబాబా కాలనీలో పార్కు అభివృద్ధి, పిల్లల ఆట స్థలం నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తయ్యాయని కాలనీ వాసులు గుర్తుచేసుకున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల వల్ల కాలనీ రూపురేఖలు మారాయని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని వారు పేర్కొన్నారు.

అయితే ప్రస్తుతం కాలనీలో కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ సమస్యలు, అలాగే పలు బీటీ రోడ్లు దెబ్బతిన్న పరిస్థితిలో ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ సమస్యలు మరింత తీవ్రతరం కాకముందే పరిష్కరించాలని వారు కోరారు.



వినతిపత్రాన్ని స్వీకరించిన రాజ్ జితేందర్ నాథ్, మాజీ కార్పొరేటర్, 190 ఁ 191 డివిజన్ల ఇన్‌చార్జ్, ఎంఎంసీ, కాలనీ ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. త్వరలోనే కాలనీని స్వయంగా సందర్శించి, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అంశాలను గుర్తించి, వాటిని క్రమబద్ధంగా మరియు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధి తనకు ఎప్పుడూ ప్రాధాన్యతేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సాయిబాబా కాలనీ ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, స్థానిక నివాసితులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ స్పందన పట్ల కాలనీ వాసులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యల పరిష్కారానికి ఆయన చొరవ తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రాజ్ జితేందర్ నాథ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# చెత్తను ఆపండి..గ్రామాలను రక్షించండి

- సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా అఖిలపక్షం నేతల పిలుపు
- జేఏసీ కమిటీ చైర్మన్ గా అంబటి ప్రభాకర్
- హాజరైన నియోజకవర్గస్థాయి నేతలు, కార్యకర్తలు
- అండగా ఉంటామని ప్రజలకు భరోసా
- భవిష్యత్తు పోరాటానికి ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఏర్పాటు





**కొత్తూర్ మే 30 (ప్రజా జ్యోతి):** చెత్తను ఆపండి..గ్రామాలను రక్షించండి అంటూ సిద్దాపూర్ ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా శనివారం జహంగీర్ పీర్ దర్గాలో చేపట్టిన అఖిలపక్ష సమావేశంలో నేతల నినాదమిది. కాంగ్రెస్,బిజెపి, సిపిఎం, ఎమ్మార్పీఎస్, ఎల్ హెచ్ పిఎస్, వివిధ ప్రజా సంఘాలతో కలిసి చేపట్టిన ఈ సమావేశంలో ముఖ్య నేతలు మాట్లాడారు. పార్టీ జెండాలు, కండువాలు పక్కనపెట్టి.. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారమే ఎజెండాగా పనిచేసేందుకు నేతలంతా ఐక్యంగా చేతులు కలిపారు. సమస్య పరిష్కారానికి ఎప్పుడైనా.. ఎక్కడికైనా వచ్చేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని ముక్తకంఠంతో భరోసా ఇచ్చారు. సిద్దాపూర్, పరిసర గ్రామాల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, తామంత అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం 75 మందితో జేఏసీ కమిటీని ఏర్పాటు చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఎవరెవరు ఏమన్నారంటే..

**శంకర్.. నీ ప్రయత్నం ఆపకు**
**( బిజెపి రాష్ట్రస్థాయి నేత అందే బాబయ్య)**

ఇది సిద్ధాపూర్ సమస్య మాత్రమే కాదు, ఇది నియోజకవర్గ సమస్య. ప్రజలకు నష్టం చేకూర్చే ఏకో టౌన్షిప్ వంటి ప్రాజెక్టులు ఏవి వచ్చినా అడ్డుకుంటాం. సోలిపూర్ డంపింగ్ యార్డ్ పరిస్థితి నాకు తెలుసు. అంతకంటే ఎక్కువ ప్రమాదకరమైంది ఈ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్. ప్రజలకు వ్యతిరేకంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే లారీలను తగలబెడతాం. డంపు యార్డ్ ఏర్పాటు విషయం ఎమ్మెల్యే శంకర్ కు తెలియదని అనుకుంటున్న. దీనిని అడ్డుకునేందుకు ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నాలను గమనిస్తున్నా .. శంకర్..! నీ ప్రయత్నం ఆపకు. నీ వెంట నేనున్నా.

**బిఆర్ఎస్ కలిసి వస్తుందని ఆశిస్తున్నా..**
**(బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి)**

ఏ ఎమ్మెల్యే కూడా తన నియోజకవర్గంలో చెత్త ప్రాజెక్టులు రావాలని కోరుకోడు. ఇది రాజకీయ కార్యాచరణ కాదు.. ఉద్యమ కార్యాచరణ. ఈ కమిటీతో బిఆర్ఎస్ కలిసి వస్తుందని ఆశిస్తున్నాను. సభ్యత్వంలో ఒక స్థానాన్ని వారి కోసం ఖాళీగా ఉంచండి. మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను.

**ప్రమాదంలో దర్గా భవిష్యత్తు**
**(కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డి)**

మతసామరస్యానికి ప్రతీక అయిన హజ్రత్ జహంగీర్ పీర్ దర్గాకు కిలోమీటర్ దూరంలో ఈ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన ఉంది. ఈ ప్రాజెక్టు వల్ల దర్గా భవిష్యత్తు అంధకారంలో పడనుంది. దుర్వాసన, కాలుష్యం, క్రిమి కీటకాల సంచారంతో భక్తుల రాక సన్నగిల్లుతుంది. ఫలితంగా దర్గా పై ఆధారపడి జీవిస్తున్న వందల కుటుంబాలు రోడ్డున పడుతాయి. పార్టీలతో సంబంధం లేకుండా పోరాటం చేద్దాం.

**రోగాలకు తలుపులు తెరిచినట్టే**
**(సిపిఎం నేత రాజు)**

ప్రపంచంలో ఏ కొత్త రోగం పుట్టుకొచ్చినా దానికి ద్వారాలు తెరిచేది మన దేశంలో కేరళ రాష్ట్రం. కొన్ని దేశాల్లో చెత్తను డంపు చేయకుండా సముద్రాల్లో పారవేస్తారు. అలల ద్వారా కొట్టుకు వచ్చిన ఈ చెత్త సముద్ర తీరాల్లో రోగాలను పుట్టిస్తుంది. అలాగే నియోజకవర్గంలో రోగాలు వ్యాప్తి చెందడానికి సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఒకటి చాలు. నగరంలోని జనం వీకెండ్ లో స్వచ్ఛమైన గాలి పీల్చుకునేందుకు పల్లెల్లోని గ్రామాలకు వస్తారు. ఈ ప్రాజెక్టు వల్ల వారికి అది కూడా లభించదు. విత్తన దశలోనే ఈ ప్రాజెక్టును అడ్డుకుంటేనే అందరికీ మంచిది.

**భవిష్యత్తు తరాలకు ముప్పు..**
**(ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్)**

డంపింగ్ యార్డ్ తో పరిసర ప్రాంతాలు కాలుష్యం అవుతాయి. భూములు బీడువారుతాయి. ప్రజలు తరచూ రోగాలకు గురవుతారు. సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాల కనుమరుగవుతుంది. పేద పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. భవిష్యత్తు తరాలకు భరోసా ఇవ్వాలంటే.. డంపింగ్ యార్డ్ ను అడ్డుకోవాల్సిందే.

**మనుషులకు విలువ ఉండదు**
**(సిపిఐ నేత ఎండి షకిల్)**

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో రూ. కోట్లు ఖర్చు చేసి కట్టుకున్న ఇల్లను దుర్వాసన భరించలేక చౌకగా అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అక్కడ నివసించే మనుషులకు సమాజంలో విలువ ఉండదు. యువత పెళ్లిళ్లకు ఆటంకం ఏర్పడుతుంది. జేఏసీ ఏర్పాటు చేసి మంచి పని చేశారు. సిపిఐ తరపున నిత్య పోరాటంలో పాల్గొంటాం.

జేఏసీ కమిటీ చైర్మన్ గా అంబటి ప్రభాకర్, కమిటీ చైర్మన్ గా- అంబటి ప్రభాకర్ ముదిరాజ్, ట్రెజరర్ ఎల్లారం శేఖర్ రెడ్డి, కన్వీనర్లు- బోకుల శ్రీరాములు,గన్నేజు శ్రీధర్ చారి, సయ్యద్ సిరాజ్, బీస సాయిబాబా. కో-కన్వీనర్లు -కోళ్ల రవి నాయక్, రాంచందర్ నాయక్, చెన్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పెంటపల్లి నర్సింహ, ాఖ ఖాజా.జనరల్ సెక్రటరీలు-పల్లావత్ శంకర్ నాయక్ ,పెంటపల్లి రవి, నెనావత్ గోపాల్ నాయక్, కుమ్మరి గూడెం శ్రీశైలం, మామిడి ప్రవీణ్ రెడ్డి,ఎమ్మె ప్రవీణ్,దేసాల రమేష్, పత్లవత్ రాజేష్ నాయక్, జేపాల్ నాయక్, బాలాజీ హరికృష్ణ చారి.లీగల్ అడ్వైజర్- ాఖ నస్రత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

**అడ్వైజర్లుగా..**

జండాగూడెం సుదర్శన్ గౌడ్, అమలాపురం నరసింహ గౌడ్, రాజు నాయక్, ఆగిరు రవికుమార్ గుప్తా, మల్రెడ్డి మల్లారెడ్డి, ఎర్రోళ్ల జగన్, లింగం నాయక్, బస్సు నాయక్, గోవింద నాయక్, కరోల్ల సురేందర్, ప్రతాప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎన్ మహేందర్ రెడ్డి, అంబటి కృష్ణయ్య, మంగలి రమేష్, బావండ్ల మాణిక్యం, రాశుల జంగయ్య, సయ్యద్ ఖాజా పాషా, అత్తాపూర్ మహేందర్ రెడ్డి. తదితరులను ఎన్నుకున్నారు.

# గెజిటెడ్ హెడ్ మాస్టర్లకు టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య భరోసా

- తమ డిమాండ్లు, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టి స్ జి హెచ్ ఎం ఏ ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నాచౌక్ లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ధర్నా




**శేరిలింగంపల్లి,మే 30 (ప్రజాజ్యోతి):** విద్యారంగాన్నికాంగ్రెస్ ప్రభుత్వం మరింత నిర్వీర్యం చేస్తోందన్నారు ఉపాధ్యా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య . శనివారం టిస్ జి హెచ్ ఎం ఏ ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నా చౌక్ లో నిర్వహించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ధర్నాకుటి పి యూ స్ నేతలతో కలిసి ఆయన సంఘీభావం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటు తర్వాత నుంచి విద్యారంగాన్ని రాష్ట్రాన్ని పాలించిన బీఆరెస్, ఇప్పుడు కాంగ్రెస్ మరింత నిర్వీర్యం చేస్తున్నాయని మండిపడ్డారు. ఒకప్పుడు 10శాతం ఉన్న బడ్జెట్ కేటాయింపులు 7,8శాతానికి తగ్గించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ విషయంలో బీఆరెస్, కాంగ్రెస్ దొందు దొందేనని సెటైర్ వేశారు.

విద్యారంగంపై ఎందుకింత నిర్లక్ష్యం..?

సీఎం చేతిలోనే విద్యాశాఖను పెట్టుకుని విద్యారంగాన్ని ఇలా నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యా ప్రమాణాలు పెంచుతామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుది ఉంటే.. 20 ఏళ్లుగా ప్రమోషన్లు లేక ఒకే సర్వీసుల్లో కొనసాగుతూ రిటైర్మెంట్ అవుతున్న గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చూపాలన్నారు.

మరీ ఇంత అన్యాయమా..?

ఏ డిపార్ట్మెంట్ లో అయినా రెండేళ్లు, ఐదేళ్లకు ఓసారి ఉంటాయి కానీ.. సుమారు 20 ఏళ్లకుపైగా గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు లేకపోవడం అన్యాయం అన్నారు. అంతేకాదు రాష్ట్రంలో 33 జిల్లాలకు గానూ.. 12 మంది మాత్రమే రెగ్యులర్డి డిఇఓ లు,76 రెవెన్యూ డివిజన్లలో.. ఒక్కరు కూడా రెగ్యులర్ డిప్యూటీ విద్యాధికారి లేకపోవడం, 635 మండలాలకు గానూ కేవలం 15 మంది మాత్రమే రెగ్యులర్ ఎం ఈ ఓ లు మాత్రమే ఉండటం విద్యారంగంపై ఈప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.

మీకు హామీ ఇస్తున్నా..

గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ఈ న్యాయపరమైన పోరాటానికి బీజేపీ ఎమ్మెల్సీగా తన పూర్తిస్థాయి మద్దతుఉంటుందని తెలిపారు మల్క కొమరయ్య. ఈ ప్రధానోపాధ్యాయుల సమస్యలైన ప్రమోషన్లు, రెగ్యులర్ పోస్టుల భర్తీ, ఎంఈఓ ల నియామకాలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటా, ఇవన్నీ పరిష్కారం అయ్యేంత వరకు మీ వెంటే ఉంటానని మాటిచ్చారు మల్క కొమరయ్య .ఈ కార్యక్రమంలో టి పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తెల్కపల్లి పెంటయ్యతోపాటు, టి స్ జి హెచ్ ఎం ఏ రాష్ట్ర అధ్యక్షులు రాజ గంగారెడ్డి ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్,రాష్ట్ర కోశాధికారి తుకారాం, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆయాల జిల్లాల అధ్యక్షులు, గజెటెడ్ ప్రధానోపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుర్కపల్లి డివిజన్ అభివృద్ధికి మరో ముందడుగు -- రూ.45.50 లక్షల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం





- నాలా డీసిల్టింగ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి -- వర్షాకాలానికి ముందే మౌలిక వసతుల బలోపేతానికి చర్యలు

**అల్వాల్ మే 30 ప్రజా జ్యోతి:** మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని తుర్కపల్లి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో రూ.45.50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అల్వాల్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాయల్ ఎన్క్లేవ్ రోడ్ నెం.12లో రూ.13 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, అలాగే సిద్ధి వినాయక్ నగర్‌లో రూ.32.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ రహదారుల నిర్మాణంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలు తొలగి, కాలనీల్లో ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అల్వాల్ సర్కిల్ పరిధిలో రూ.40 లక్షల వ్యయంతో చేపడుతున్న నాలా డీసిల్టింగ్ పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాళాల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారం మరియు ఇతర వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షపు నీరు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అవసరమైన ప్రాంతాల్లో బాక్స్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి, వాటిని త్వరితగతిన అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి రూపాయి ప్రజల ప్రయోజనాలకే వినియోగించబడాలని అధికారులను ఆదేశించారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను బలోపేతం చేయడం ద్వారా కాలనీల్లో నివసించే ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

అనంతరం బంధంభావి తుర్కపల్లిలోని ముస్లిం స్మశానవాటికను ఎమ్మెల్యే సందర్శించారు. అక్కడ మౌలిక వసతుల కొరతపై స్థానికుల నుంచి వివరాలు తెలుసుకుని, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మశానవాటిక అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ఎమ్మెల్యే పర్యవేక్షించిన నాలా డీసిల్టింగ్ పనుల్లో గ్రీన్ ఫీల్డ్స్-- యాదమ్మ నగర్ నాలా, దినకర్ నగర్ నాలా, బీహెచ్ఈఎల్ కాలనీ--లయోలా కాలేజ్ రోడ్డు వద్ద నాలా, రుక్మిణి ఎన్క్లేవ్ రైల్వే ట్రాక్ వెంబడి నాలా, బేడ బుడగ జంగాల బస్తి నాలా తదితర ప్రాంతాలు ఉన్నాయి.


ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేష్, అసిస్టెంట్ ఇంజనీర్లు అరుణ్, రవళి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, తోట నరేందర్ రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, శరణ్ గిరి, పుట్నాల కృష్ణ, నార్ల సురేష్, మహేష్, దేవేందర్, జైపాల్ రెడ్డి, పవన్, వెంకటేష్, కార్తీక్, జనార్ధన్, శ్రీదేవి, వర్షా, హేమలత, స్థానిక కాలనీవాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తుర్కపల్లి డివిజన్‌లో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# రిటైర్డ్ పోలీసుల సేవలు ఆదర్శప్రాయం: సైబరాబాద్ సీపీ

**శేరిలింగంపల్లి, మే 30 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన 12 మంది పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీపీ, రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ,శనివారం పదవీ విరమణ పొందుతున్న పోలీసు సిబ్బందిలో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) ఎం.ఫజ్లూర్ రెహమాన్,షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ జి. రామ్‌చందర్,చందానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎం.నరసింహారెడ్డి, జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కమల్ గౌరీ సయ్యద్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ ఎం.డి. సర్దార్ బేగ్,మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ ఎం. నారాయణ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ఎస్ఐలు ఎస్. నాగభూషణం,బి. రమేష్, ఎం. సుధాకర్ రెడ్డి, పి. లక్ష్మయ్య, బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి. హుస్సేన్ పీరా,శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్ ఉన్నారు.వీరు తమ సుదీర్ఘ సేవా కాలంలో పోలీసు శాఖకు విశేష సేవలందించి ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ... పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని,సేవా భావానికి మాత్రం ముగింపు కాదని అన్నారు. పోలీస్ శాఖ అభివృద్ధికి,ప్రజల భద్రతకు తమ వంతు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. క్రమశిక్షణ, నిజాయితీ,అంకితభావంతో తన విధులను నిర్వర్తించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చిన రిటైర్డ్ పోలీసు సిబ్బంది సేవలు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.పోలీస్ ఉద్యోగం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని,ఆ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించడంలో కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో కీలకమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.అలాగే తమ సుదీర్ఘ అనుభవాన్ని,విలువైన పరిజ్ఞానాన్ని యువ పోలీసు సిబ్బందితో పంచుకుంటూ, వారి వృత్తి నైపుణ్యాల పెంపొందనకు





తోడ్పడాలని, పోలీసు శాఖకు అవసరమైన సందర్భాల్లో భవిష్యత్తులో కూడా తమ సహకారం అందించాలని కోరారు.రిటైర్డ్ సిబ్బందికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి,విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం,సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఓ వెంకట్ రెడ్డి,పోలీస్ సహకార సంఘం ఇన్‌చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకై విద్యార్థుల ఎదురుచూపు

- ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్




**మొయినాబాద్: మే 30 ( ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు జూన్ 1వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభం కానున్నాయి. అయితే మొయినాబాద్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేయడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువును కొనసాగించలేక డ్రాప్‌అవుట్ అయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా విద్యార్థులు విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో సమయం, డబ్బు వృథా అవుతున్నాయి. మొయినాబాద్ మండలంలో వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థుల విద్యా హక్కును కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. లేకపోతే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ హెచ్చరించారు.

## ఇబ్రహీంపట్నం చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళ.!

సురక్షితంగా ప్రాణాలతో రక్షించిన పోలీసులు
పోలీసులను అభినందించిన ప్రజలు పలువురు



**ఇబ్రహీంపట్నం మే 30 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన మహిళను కాపాడిన ఇబ్రహీంపట్నం పోలీసులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఓ మహిళ కుటుంబ కలహాల కారణంగా మానసిక ఆందోళనకు గురై, ఇబ్రహీంపట్నం చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన ఘటన శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. సదరు మహిళ కుటుంబ సభ్యులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు, వెంటనే స్పందించి పోలీసులు, ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వద్దకు చేరుకొని చెరువు లోపల పరిశీలించగా చెరువులోని మెట్లపై కూర్చున్న మహిళను గుర్తించిన పోలీసులు సదరు మహిళలను సురక్షితంగా ప్రాణాలతో రక్షించారు. అనంతరం మహిళకు ఇబ్రహీంపట్నం పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి, తల్లిదండ్రులకు అప్పగించారు. సమయస్ఫూర్తితో సరైన సమయంలో స్పందించిన పోలీసులను స్థానికులు, పలువురు అధికారులు అభినందించారు.

## ఇందిరమ్మ చీరలతో మహిళల్లో ఆనందం

- మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి
- దేవుని ఎర్రవల్లిలో ఘనంగా చీరల పంపిణీ





**చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు దేవుని ఎర్రవల్లిలో శనివారం చీరలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ లబ్ధిదారులకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అనంతరం అంగన్వాడి పాఠశాలను పిల్లలకు కౌన్సిలర్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామ మాణిక్‌రెడ్డి, సామ విఠల్‌రెడ్డి, ఈశ్వర్‌జీ, ఎదిరే రాములు, బూత్ అధ్యక్షుడు రామకృష్ణ, కరికే రవి, మంగలి నరసింహులు, చీర రమేష్, అంగరెల్లి రాజు, సామ కృష్ణారెడ్డి, సేరి సుభాష్‌రెడ్డి, కరికే చిన్న రవి, సాలే శంకరయ్య, హరిజన్ యాదయ్య, కంకంటి రాణా ప్రతాప్, ఎదిరే మహిపాల్, మంగలి చిన్న నరసింహులు, బేగరి యాదయ్య, నీదరి ప్రభు, గడ్డమీది శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ పత్తి సుగుణమ్మ, వార్డు యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కైతలాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలకు

- కలెక్టర్ కు వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**కూకట్ పల్లి, మే 30 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కైతలాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలకు ఇవ్వాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ని ఆయన కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం కైతలాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలకు, అలాగే కూకట్ పల్లి నియోజకవర్గంకు చెందిన విలేకరులకు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అమృత నగర్ తండావాసులకు 62 మంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించామని, అలాగే మిగిలినవి స్థానికులకు కేటాయిస్తూ, పత్రికా విలేకరులకు కేటాయించాలని కలెక్టర్ ని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు.. డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు తులసిరావు తదితరులు పాల్గొన్నారు...

## అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ గుమ్మడి కిరణ్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, స్థానికులు



**కూకట్ పల్లి, మే 30 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ లోని గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ట ఐ క్లినిక్ అధినేత డాక్టర్ గుమ్మడి కిరణ్ జన్మదిన వేడుకలు అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శ్రేష్ట ఐ క్లినిక్ లో జరిగిన వేడుకలో మిత్రుల సమక్షంలో కిరణ్ కేక్ కట్ చేశారు. మిత్రులు, స్థానికులు డాక్టర్ కిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించ్చారు. ఈ వేడుకలో అంజిబాబు ఫౌండేషన్ ఫౌండర్ ఁ సీఈవో నాగుల ఆంజనేయులు (అంజిబాబు). ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ ఎస్. కళ్యాణ్, హైకోర్టు అడ్వకేట్, కవి, రచయిత కొండూరి కోటిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులకు డాక్టర్ కిరణ్ జ్ఞాపికలు అందచేశారు. తనకు శుభాకాంక్షలు చెప్పిన మిత్రులు, స్థానికులకు డాక్టర్ కిరణ్ ధన్యవాదములు తెలిపారు.

## గాయపడిన మహిళా కార్మికురాలికి రూ.1.75 లక్షల నష్టపరిహారం అందజేత



**కుత్బుల్లాపూర్ మే 30 (ప్రజా జ్యోతి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ హెచ్‌పీ రోడ్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న గాయత్రి ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న ఓ మహిళా కార్మికురాలు విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడింది. ఈ ప్రమాదంలో ఆమె కుడి చేయి రెండు వ్రేలులు తీవ్రంగా చితికిపోయాయి. ప్రమాదం అనంతరం సంస్థ యాజమాన్యం ఆమెకు వైద్య చికిత్స అందించినప్పటికీ, నష్టపరిహారం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కార్మికులు ఆరోపించారు. దీంతో తోటి కార్మికుల సూచన మేరకు బాధిత మహిళ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయాన్ని ఆశ్రయించి తన సమస్యను వివరించింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి, సంస్థ యాజమాన్యాన్ని కలిసి బాధిత కార్మికురాలికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం యాజమాన్యంతో పలు దఫాలుగా చర్చలు జరిపి, బాధితురాలికి నష్టపరిహారంగా రూ.1,75,000 అందించేలా ఒప్పించారు. దీంతో శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ బాధిత కార్మికురాలి కుటుంబ సభ్యులకు రూ.1,75,000 విలువైన చెక్కును అందజేసింది. తమకు న్యాయం జరిగేలా కృషి చేసిన కార్మిక నాయకుడు రవికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ చారి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శెట్టి వంశీ మోహన్ యాదవ్

- బేరి రామచందర్ యాదవ్ అభినందనలు



**శేరిలింగంపల్లి, మే 30 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి మోహన్ యాదవ్ ఎంపికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ అభినందనలు తెలిపారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆశీస్సులతో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.అరుణ్ కుమార్ నాయకత్వంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ తెలంగాణ రాష్ట్ర జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షెట్టి వంశీ మోహన్ యాదవ్ ని నియమించగా ఆయనను బేరి రామచంద్ర యాదవ్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పర్యటించాల్సిన బాధ్యత షెట్టి మోహన్ యాదవ్ పై ఉందని గుర్తు చేశారు. బిసి కులాలను ఐక్యం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కులాల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.యువత బీసీల రాజ్యాం సాధించే వరకు ఉద్యమ బాట పట్టాలని కోరారు. ఆర్. కృష్ణయ్యను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుజ్జసత్యం అధ్యక్షతన మాజీ స్పీకర్ మధుసూదన చారి,బీసీ ఉద్యమ నేతలు నారగోని గౌడ్,యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, కార్యదర్శి మేకల లలిత యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్,నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయిని, బీసీ సంఘాలటీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, జాతీయ బీసీ సంఘం నాయకులు వెంకటేష్ ముదిరాజ్, మల్లేష్ యాదవ్, రజక సంఘం లాల్ కృష్ణ పరిగి,పద్మశాలి సంఘం కిషోర్, గౌడ సంఘం కిరణ్,యాదవ్ సంఘం కృష్ణ, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, మేదరి మహేంద్ర సంఘం అశోక్, మైనార్టీ సంఘం రఫిక్, బిజీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజు, మరియు బీసీ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని శెట్టి వంశీ యాదవ్ కి శు భాకాంక్షలు తెలిపారు.

## కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఉచిత వైద్య శిబిరం

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఛైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి పిలుపు

**చేవెళ్ల, మే 30(ప్రజా జ్యోతి):** కిమ్స్ సన్‌షైన్ ఆసుపత్రి డాక్టర్ విమలాకర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు చేవెళ్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పామెన సమీపంలోని సంస్కృతి స్కూల్‌లో ఈ శిబిరం జరగనుందని పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ.. సాధారణంగా వేల రూపాయల వ్యయం అయ్యే పలు వైద్య పరీక్షలను ఈ శిబిరంలో పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో అల్ట్రాసౌండ్ అబ్డోమెన్, యూజీఐ ఎండోస్కోపీ, రక్త పరీక్షలు, ఫైబ్రో స్కాన్, హెచ్‌పైలోరీ, సీరం క్రియాటినిన్ తదితర పరీక్షలు నిర్వహించనున్నారని చెప్పారు. వైద్య పరీక్షలు చేయించుకునే వారు కాలి కడుపుతో రావాలని సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం మరియు బి ఎల్ ఏ ఎంపికపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం

**కుత్బుల్లాపూర్ మే 30 (ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం మరియు బి ఎల్ ఏ (బూత్ లెవల్ ఏజెంట్) ఎంపికను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం కుత్బుల్లాపూర్‌లోని మేకల వెంకటేశ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో బి ఎల్ ఏ ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసి, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ముల్కాజిగిరి పార్లమెంట్ కో-ఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎస్ ఎస్ ఏ కో-ఆర్డినేటర్ వి. మిధున్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయం ఛైర్మన్ బొంగురురి శ్రీనివాస్ రెడ్డి టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ ఛైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి,మరియు నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ల నాయకులు, బి ఎల్ ఏ లు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సీవరేజ్ పైప్ లైన్ వేయిస్తాం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, మే 30, ప్రజా జ్యోతి :** బీరప్ప గడ్డ డివిజన్ లోని లైబ్రరీ ఎదురుగా ఉన్న తిరుపతి గల్లీలో నూతన రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా బీరప్ప గడ్డ బస్తీ వాసులు నూతన రోడ్డు తో పాటు బాగా పాడైపోయిన శివరాజ్ పైప్ లైన్ ని కూడా మార్చి నూతన పైప్ లైన్ వేయాల్సిందిగా మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కు తెలపడం జరిగింది బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వెంటనే బస్తీ వాసులని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసానికి తీసుకువెళ్లి నూతన సేవరేజ్ పైప్ లైన్ వేయించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఎమ్మెల్యే కు వివరించడం జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ తో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే నూతన సేవరేజ్ పైప్ లైన్ వేయాల్సిందిగా వారిని కోరడం జరిగింది.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



పంకజ వారం రోజుల్లో నూతన సీవరేజ్ పైప్ లైన్ వేయించుటకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, చెప్పిన వెంటనే స్పందించి నూతన డ్రైనేజీ పైప్ లైన్ వేయించుటకు ప్రత్యేక చొరవ తీసుకున్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బస్తీ వాసులు కృతజ్ఞతలు ధన్యవాదాలు



తెలిపారు.కార్యక్రమంలో కొండల్ రెడ్డి వంజరి నర్సింగరావు, కావాలి తిరుపతి యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,భాస్కర్ ముదిరాజ్, మహేశ్వరి సుగుణమ్మ, ఉమా పద్మ, సువర్ణ తిరుపతమ్మ బస్తీ వాసలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జూన్ 17, 18న యాఫీ ఆల్ ఇండియా జనరల్ బాడీ సమావేశాలు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** హైదరాబాద్‌లోని నాగోల్ శుభం కన్వెన్షన్‌లో జూన్ 17, 18 తేదీలలో నిర్వహించనున్న లియాఫీ ఆల్ ఇండియా జనరల్ బాడీ సమావేశాల విజయవంతానికి చంపాపేట లియాఫీ భవన్‌లో సన్నాహక సమావేశం నిర్వహించి బ్యానర్లను విడుదల చేశారు. ఈ సమావేశాలకు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ను ఆహ్వానించారు. దేశవ్యాప్తంగా సుమారు 3,500 మంది ఏజెంట్ నాయకులు హాజరవుతారని, సమావేశం విజయవంతానికి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించినట్లు ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్మన్‌లు షేక్ షాజహాన్, కొనతం పాపయ్య నాయుడు తెలిపారు.ఖ



## హిమాయత్‌నగర్, జీవన్‌గూడలో డ్రగ్స్ వ్యతిరేక ప్రత్యేక తనిఖీలు

నేరాల నియంత్రణకు ప్రజల సహకారం అవసరం సీఐ మల్లికార్జున రెడ్డి



**మొయినాబాద్, మే 30 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిమాయత్‌నగర్, జీవన్‌గూడ గ్రామాల్లో నేరాల నియంత్రణ, మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. సీఐ మల్లికార్జున రెడ్డి, ఎస్ఐ కిషన్ సింగ్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, యువత ఎక్కువగా గుమికూడే ప్రాంతాలు, అనుమానాస్పద ప్రదేశాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి, మాదక ద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులు మరియు ఇతర చట్టవిరుద్ధ వస్తువుల విక్రయం, నిల్వ, రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. గ్రామాల్లో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ఇలాంటి ప్రత్యేక తనిఖీలు రానున్న రోజుల్లో కూడా కొనసాగుతాయని పోలీసులు,

## అన్ని దానముల కన్నా అన్నదానం మహాదానం

మక్తగూడ ఆరో వార్డు మెంబర్ లావణ్య కాట్నా శ్రీను

తండ్రి పెద్ద మల్లయ్య జ్ఞాపకార్థంగా అనాధాశ్రయంలో అన్నదానం





**కొత్తూర్ మే 30 (ప్రజా జ్యోతి):** అన్ని దానముల కన్నా అన్నదానం మహాదానమని మక్తగూడ ఆరో వార్డు మెంబర్ లావణ్య కాట్నా శ్రీను అన్నారు. శనివారం హైదరాబాద్లోని మాతృదేవోభవ అనాధాశ్రమంలో కాట్నా పెద్ద మల్లయ్య జ్ఞాపకార్థంగా ఆరో వార్డు మెంబర్ లావణ్య కాట్నా శ్రీను అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అన్నదానం చేసే అవకాశం దొరకటం చాలా గొప్ప అదృష్టమనీ అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని వారు అన్నారు.

## గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ నూతన ఎస్సైగా సునీల్ కుమార్

- నేరాల నియంత్రణ అత్యంత ప్రాముఖ్యం



**యాచారం, మే 30 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా సునీల్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎస్హెచ్ఓ సత్యనారాయణ సమక్షంలో శనివారం విధుల్లో చేరారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎస్సై వంశీ బదిలీపై మల్కాజ్గిరి కమిషనరేట్ కు వెళ్లారు. వంశి స్థానంలో సునీల్ కుమార్ ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సమాజంలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని సునీల్ కుమార్ అన్నారు. నేరాల నియంత్రణకు సహకరించడం అత్యంత ప్రాముఖ్యమన్నారు. శాంతిభద్రతలకై ప్రజలు నాయకులంతా సహకరించాలని కోరారు.

## ఉద్యాన పంటల రైతులకు సబ్సిడీపై "డ్రిప్ ఆటోమేషన్" సాంకేతికత అందజేత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె.బంగ కోటేశ్వర్



**చుంచుపల్లి, మే 30 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉద్యాన పంటల రైతులకు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ శుభవార్త అందించింది. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తున్న రైతులకు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు "డ్రిప్ ఆటోమేషన్" సాంకేతికతను సబ్సిడీపై అందించనున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె. బంగ కోటేశ్వర్ తెలిపారు. డ్రిప్ ఆటోమేషన్ వ్యవస్థ ద్వారా రైతులు మొబైల్ ఫోన్ లేదా కంట్రోల్ యూనిట్ సహాయంతో నీటి పారుదల వ్యవస్థను సులభంగా నియంత్రించవచ్చు. దీంతో నీటి వినియోగం తగ్గడంతో పాటు విద్యుత్, శ్రమ, సమయం ఆదా అవుతాయని చెప్పారు. నేలలోని తేమ స్థాయిని బట్టి ఆటోమేటిక్‌గా నీటి సరఫరా జరిగే విధంగా ఈ వ్యవస్థ పని చేస్తుందన్నారు.

## పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026

– ప్రత్యేక శిక్షణ తరగతులకు ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర బిజెపి సీనియర్ నాయకులు





**ఉప్పల్, మే 30, ప్రజా జ్యోతి :** శనివారం భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి ఆహ్వానం మేరకు పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 జిల్లా బిజెపి ట్రైనింగ్ క్లాసెస్ కి హాజరవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గొరిగే కృష్ణ సీనియర్ నాయకులు బలవంత చారి మహంకాళి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం -- బీఎల్‌ఏల ఎంపికపై దిశానిర్దేశం



**కుత్బుల్లాపూర్ మే 30(ప్రజా జ్యోతి):** సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఏ (బూత్ లెవెల్ ఏజెంట్)ల ఎంపిక ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో లితెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి పి సి సి) ప్రోటోకాల్ & కోఆర్డినేషన్ కమిటీ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు సంఘటన్ సృజన్ అభియాన్ మల్కాజిగిరి పార్లమెంట్ కో ఆర్డినేటర్ శ్రీ ఎం అనిల్ కుమార్ యాదవ్ , మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ , ఎన్. ఎన్. ఎ. కో.ఆర్డినేటర్ శ్రీ ఎపి మిథున్ రెడ్డి , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ , టిపిసిసి మాజీ ప్రదాన కార్యదర్శి భూపతి రెడ్డి , ముఖ్య నాయకులు , పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.జై కాంగ్రెస్ -- జై తెలంగాణ

## ఉచిత కంటి శిబిరంలో పరీక్ష చేయించుకున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్ ప్రతినిధి, మే 30(ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ దీపక్ కల్లెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి స్వయంగా కంటి పరీక్ష చేయించుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వైద్య సేవలను పరిశీలించిన కలెక్టర్, వైద్య సిబ్బందితో మాట్లాడి రోగులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, మధుమేహ రోగులు నిర్దిష్ట కాల వ్యవధిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచిత కంటి శిబిరాలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శిబిరంలో వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేసి, తదుపరి చికిత్సలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి పవిత్ర, ఏఓ పర్వీన బేగం, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి సర్వేయర్ల పాత్ర కీలకం

– అదనపు కలెక్టర్ వెంకటాచారి




**వికారాబాద్ ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):** భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వెంకటాచారి పేర్కొన్నారు. శనివారం భూ సర్వేల కోసం శిక్షణ పొందిన సర్వేయర్లతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి వివాదాలకు తావులేకుండా భూముల కొలతలు నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామానికి సంబంధించిన పూర్తి భూ వివరాలను సేకరించి, గ్రామ మ్యాప్‌పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సర్వేయర్లు తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని, మండల సర్వేయర్లకు సహకరిస్తూ తహసీల్దారులు అప్పగించిన పనులను సమర్థంగా చేయాలని సూచించారు. సర్వే నివేదికలు ప్రమాణికంగా ఉండాలని, ఏవైనా సందేహాలు ఉన్నప్పుడు సంబంధిత అధికారుల సూచనలు తీసుకోవాలని అన్నారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని హెచ్చరించారు. మండలాల వారీగా కేటాయించిన సర్వేయర్లు మార్పుల కోసం తమ అభ్యర్థనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో మొత్తం 150 మంది శిక్షణ పొందిన సర్వేయర్లను నియమించామని తెలిపారు. వీరిలో మొదటి విడతలో 69 మంది, రెండో విడతలో 81 మందిని నియమించినట్లు వెల్లడించారు. మండలాల వారీగా వికారాబాద్ మండలానికి 13, దారూర్ 8, కోట్ పల్లి 4, బంట్వారం 4, మర్పల్లి 8, మోమినిపేట్ 8, నవాబ్ పేట్ 8, పూడూరు 8, పరిగి 14, దోమ 6, కుల్కచర్ల 7, చౌడాపూర్ 5, తాండూర్ 9, పెద్దేముల్ 9, బషీరాబాద్ 6, యాలాల్ 6, కొడంగల్ 10 , దౌల్తాబాద్ 6, బొమ్మరాస్ పేట్ 6, దుద్యాల్ 5 మంది చొప్పున శిక్షణ పొందిన సర్వేయర్ల కేటాయింపు జరిగినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ మధుసూదన్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.



# గాంధీభవన్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమీక్ష సమావేశం

– సంస్థాగత నిర్మాణమైన లక్ష్యం ప్రజాపాలనే ధ్యేయం

– హాజరైన ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, మే 30, ప్రజా జ్యోతి :** గాంధీభవన్ ప్రాంగణంలోని ఇందిరా భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ: "మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బూత్ ఏజెంట్లు,అన్ని డివిజన్ కమిటీలు అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలి. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి" అని దిశానిర్దేశం చేశారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ "రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానున్న "ఎస్.ఐ.ఆర్""హ×=' ప్రక్రియపై సమగ్రంగా చర్చించారు . క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు,సూచనలు, అందించారు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను ప్రతి గడపకు చేర్చాలి" అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ అసెంబ్లీ కోఆర్డినేటర్లు, నియోజకవర్గ ఇంచార్జిలు మైనంపల్లి హన్మంతరావు బండి రమేష్,కోలన్ హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి స్పందిస్తూ "అధిష్టానం ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం లో బూత్ ఏజెంట్లు, డివిజన్ కమిటీల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. "సర్" ప్రక్రియలో కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తాం. రేవంతన్న పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తాం" అని తెలిపారు.

# బార్వాద్ గ్రామంలో కలెక్టర్ పర్యటన






– సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం

– మహిళలలు ఉన్నతంగా ఎదగాలి.

– బార్వాద్ గ్రామంలో ఉపాధి హామీ పనులు , వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష.

**కోటపల్లి మే 30(ప్రజా జ్యోతి):**కోటపల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ డిఆర్డిఓ , అడిషనల్ డిఆర్డిఓ అధికారులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పని స్థలాలు, స్వయం సహాయక సంఘాల సోలార్ ప్లాంట్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బార్వాద్ గ్రామంలోని ఉపాధి హామీ పని స్థలాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల్లో పాల్గొంటున్న కూలీలతో ముఖాముఖి మాట్లాడారు కూలీలకు అందుతున్న రోజువారీ వేతనాలు, పనుల రకం , వేతనాల చెల్లింపుల కోసం వాడుతున్న బ్యాంక్ ఖాతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు,ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో మాట్లాడి కూలీల హాజరు శాతం, పని స్థలంలో కల్పిస్తున్న వసతులపై సమీక్షించారు. అకాల వర్షాలు, ప్రతికూల వాతావరణం వల్ల పంట నష్టపోయిన రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కలెక్టర్, సంబంధిత శాఖా అధికారులతో మాట్లాడి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎస్.హెచ్.జీ (రాం+) పనుల పురోగతి , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అనంతరం కలెక్టర్ స్వయం సహాయక సంఘాల పనులను పరిశీలించి, వాటి పురోగతిపై సంపూర్ణ సమీక్ష జరిపారు. ప్రస్తుతం చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తే, మండలానికి అదనంగా మరో భవనాన్ని మంజూరు చేస్తామని ప్రకటించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అద్భుతమైన ప్రదర్శన కనబరచాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఈ పథకానికి దూరమైన అర్హులైన లబ్ధిదారులందరినీ గుర్తించి, వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ సందర్శన మండలంలో మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్‌ను అధికారులు సందర్శించారు ప్లాంట్ యొక్క విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్‌లోని ఇన్వర్టర్లను, ఇతర సాంకేతిక పరికరాలను స్వయంగా తనిఖీ చేశారు. ఈ ప్లాంట్ ద్వారా ఎంతమంది మహిళలకు ఉపాధి లభిస్తోంది వారికి అందుతున్న పనుల స్వరూపం ఏమిటి? అనే వివరాలను అడిగారు. ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇచ్చిన సాంకేతిక శిక్షణ గురించి ఆరా తీశారు. మండల పారిశ్రామికాభివృద్ధికి సంపూర్ణ మద్దతు మండలంలో ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరచడంపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టును మహిళలు విజయవంతంగా నిర్వహిస్తే, మండలానికి మరిన్ని సరికొత్త ప్రాజెక్టులను, నిధులను కేటాయించడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది. మండలంలో మహిళలతో పాటు పురుషులకు కూడా సమానంగా పెద్ద సంఖ్యలో ఉపాధి లభించేలా, సరికొత్త పరిశ్రమలు, సరికొత్త ఉపాధి ఆలోచనలను తీసుకొస్తామని, తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా , మండల యంత్రాంగం మొత్తం పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది: ఎమ్మెల్యే టీఆర్ఆర్





**పరిగి, మే 30 (ప్రజాజ్యోతి):** మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మహిళా శక్తి వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 42 స్వయం సహాయక సంఘాలకు రూ.4.20 కోట్ల బ్యాంకు లింకేజ్‌ను పంపిణీ చేయడంతో పాటు మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఉత్తమంగా పనిచేసిన నస్కల్-1, నస్కల్-2, పరిగి-1, పరిగి-2, నజీబాద్ ఏఎల్‌ఎఫ్‌లను సన్మానించారు. అలాగే ఉల్లాస్ కార్యక్రమంలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత ఎదగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలుపుతూ, ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేర్లపైనే మంజూరు చేస్తున్నామని, ఇప్పటికే పరిగి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించగా, మరో 2,000 ఇళ్లను త్వరలో మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతోందని, ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల



బీమా సౌకర్యం కల్పించే పథకాన్ని జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, బ్యాంకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు మున్సిపల్ కార్యాలయం ముందు టీయూసీఐ ధర్నా

### ఇల్లెందు మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్

**ఇల్లెందు :** ఇల్లెందు మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ టీయూసీఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. శనివారం ఇల్లెందు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ సాధారణ సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, టీయూసీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు మృతుల కుటుంబాలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికులుగా అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న నలుగురు కార్మికులు అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. దీంతో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, కమిషనర్ శ్రీకాంత్.. మృతుల కుటుంబాలు, యూనియన్ జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలిని, కౌన్సిల్ సమావేశం చాంబర్‌కు పిలిపించి చర్చలు జరిపారు. ఇటీవల చనిపోయిన కార్మికుల కుటుంబాల నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరగా చైర్మన్, కమిషనర్ నాలుగు రోజులు టైం ఇవ్వాలని వాళ్లకు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి

**– జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ పిలుపు**

**వికారాబాద్ ప్రతినిధి, మే 30(ప్రజా జ్యోతి):** బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన––ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్నేహ కౌమార బాలికలతో బాలల మాక్ పార్లమెంట్, బాలల హక్కుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అసెంబ్లీ, పార్లమెంటరీ విధానాలపై అవగాహన కలిగి ఉండటం అవసరమని అన్నారు. నూతన ఏఐ సాంకేతికతపై అవగాహన పెంపొందించుకుని



దాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని మహాత్మా గాంధీ భావజాలాన్ని ఆయన ప్రస్తావించారు. జిల్లాలో ఇప్పటివరకు 4500 మంది స్నేహ సంఘ సభ్యులుగా నమోదు అయ్యారని, గ్రామ పంచాయతీ స్థాయిలో ఈ సంఘాలను బలోపేతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మాక్ పార్లమెంట్‌లో విద్య, ఆరోగ్యం, హోంశాఖలపై విద్యార్థులు చర్చించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన



అక్షరాస్యులకు, వారికి చదువు నేర్పిన వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీనివాస్, అదనపు డీఆర్డీఏ నర్సింలు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, వయోజన విద్య జిల్లా ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ బాబు, డీపీఎం నర్సింలు, కొమరయ్య, శేఖర్, నర్సింలు, జిల్లా మహిళా సమైఖ్య అధ్యక్షురాలు జానకీ, కార్యదర్శి శ్వేత, కోశాధికారి భాగ్యలక్ష్మి లతో పాటు స్నేహ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల సాధికారతే సమాజాభివృద్ధికి పునాది విద్య: మంత్రి సీతక్క...





**భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలను అధిరోహించాలి...**
**మహిళా సంఘాల సభ్యత్వం ద్వారా ఆర్థిక భద్రత...**
**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**
**కిశోర బాలికలకు సరైన మార్గనిర్దేశం అవసరం**
**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం మే 30 ప్రజాజ్యోతి:**

కిశోర బాలికల సాధికారతే సమాజాభివృద్ధికి పునాది విద్య, ఆరోగ్యం, సంస్కారం జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా, శిశు సంక్షేమం శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ – స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా, శిశు సంక్షేమం శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అమ్మ మాట–అంగన్వాడీ బాటా కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలకు యునిఫామ్ లు విధ్యారాంబ సర్టిఫికేట్ లను మంత్రి చిన్నారులకు అందజేశారు. మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ – స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలను అధిరోహించాలి...
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కిశోర బాలికల సాధికారత, విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసం మరియు నాయకత్వ లక్షణాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల బాలికలను చిన్న వయస్సు నుంచే గుర్తించి వారికి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్తులో వారు ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలు వంటి ఉన్నత స్థానాలను అధిరోహించే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. విద్య జీవితాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధమని నెల్సన్ మండేలా చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, బాలికలు విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించడం, ఇంటి పనుల్లో భాగస్వాములు కావడం, శ్రమకు విలువ ఇవ్వడం వంటి అంశాలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమన్నారు. సెల్‌ఫోన్‌ను వినోదం కోసమే కాకుండా జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే వరకు అంకితభావంతో కృషి చేయాలని బాలికలకు పిలుపునిచ్చారు.

**మహిళా సంఘాల సభ్యత్వం ద్వారా ఆర్థిక భద్రత...**
ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొంటూ, పోషకాహారం తీసుకోవడం, స్థానికంగా లభించే సహజ ఆహార పదార్థాలను వినియోగించడం, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. విద్య ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు అందించడంతో పాటు వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు, వ్యాపార ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యత్వం



ద్వారా ఆర్థిక భద్రతతో పాటు సామాజిక మద్దతు కూడా లభిస్తుందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది కిశోర బాలికలు "స్నేహ" కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారని, వారికి సైకిల్ శిక్షణ, నాయకత్వ వికాసం, వ్యక్తిత్వాభివృద్ధి, ఆరోగ్యం, విద్య తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సాధికారత కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. బాలికలు తమ ప్రతిభను గుర్తించి చదువు, క్రీడలు, కళలు, నాయకత్వం తదితర రంగాల్లో రాణించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ... మహిళా సంఘాలు గత రెండు దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో విశేష సేవలందిస్తున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు బ్యాంకు రుణాలు పొంది వివిధ జీవనోపాధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం, మారుతున్న జీవనశైలుల నేపథ్యంలో కిశోర బాలికలకు సరైన మార్గనిర్దేశం అవసరమని, ఈ నేపథ్యంలో స్నేహ గ్రూపులు మంచి పౌరులుగా ఎదగడానికి వేదికగా నిలుస్తాయని చెప్పారు. ప్రతి బాలిక స్నేహ గ్రూపులలో సభ్యత్వం పొందడమే కాకుండా చురుకుగా పాల్గొనాలని సూచించారు. బాల్య వివాహాలపై ప్రత్యేకంగా స్పందించిన కలెక్టర్, 18 సంవత్సరాలు నిండకముందు ఏ బాలికకూ వివాహం జరగకుండా సంఘాలు, గ్రామస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. బాల్య వివాహాల వల్ల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలిపారు. విద్య ద్వారానే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి బాలిక నాణ్యమైన విద్యను అభ్యసించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చదువుకు దూరం కాకూడదని సూచించారు. బాలికల చదువుకు ఆటంకం కలిగించే పరిస్థితులను సంఘాలు గుర్తించి నివారించాలని పిలుపునిచ్చారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా పోషకాహారం, ఆరోగ్య పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. భద్రత అంశం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ గ్రామాల్లో మహిళలు, బాలికలకు ఇబ్బందులు కలిగించే అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.

సెల్‌ఫోన్ వినియోగంపై విద్యార్థినులకు సూచనలు...
సెల్‌ఫోన్ వినియోగంపై విద్యార్థినులకు సూచనలు చేస్తూ, మొబైల్ ఫోన్‌ను అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని, సోషల్ మీడియా, రీల్స్ వంటి వాటికి అధిక సమయం కేటాయించి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. ఈ వయస్సు విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాల సాధనకు అత్యంత కీలకమని, ప్రస్తుతం కష్టపడితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. స్నేహ గ్రూపుల ద్వారా మంచి అలవాట్లు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని, రంగారెడ్డి జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మాక్ పార్లమెంటరీలో విద్య, ఆరోగ్యం, హోం శాఖలపై చర్చించడం జరిగింది. మాక్ పార్లమెంటరీలో స్పీకర్, మంత్రులుగా స్నేహ సంఘాల సభ్యులు మంచి పాత్రను పోషించారని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా నూతన అక్షరాస్యులుగా చదువు నేర్చుకున్న అభ్యాసకులకు, చదువు నేర్పిన వాలంటీర్లకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమం అనంతరం మంత్రి, చేవెళ్ళ శాసన సభ్యులు, కలెక్టర్, ఇతర ఉన్నత అధికారులు కార్యక్రమంలో పాల్గొన్న బాలికలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా, జిల్లా అదనపు కలెక్టర్ కె.కిరణ్మయి, విమెన్ కమిషన్ మెంబర్ సదాలక్ష్మి, పిడి డీఆర్డీఏ శ్రీలత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, పిడి మెప్మా వెంకట నారాయణ,–ాసబశ్రీ జుసబఝ్ఆశీఅ ఐవజూబ్ఎ ఐఊతీవష్శీతీ అనిత, డిపిఎంలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య పాలకవర్గం సభ్యులు, స్నేహ సంఘం సభ్యులు, సిడిపిఒలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో బిఆర్ఎస్ సభ్యత్వ జోష్

**– ముఖ్య నాయకులతో కార్యక్రమం విజయవంతం**



**వికారాబాద్ ప్రతినిధి, మే 30(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి ప్రాంతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ



కార్యక్రమానికి వికారాబాద్ సభ్యత్వ ఇంచార్జ్ గట్టు రామచంద్ర రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గట్టు రామచంద్ర రావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి సభ్యత్వ కార్యక్రమం కీలకమని, ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగగా, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## 42 ఏళ్ల నిరంతర సేవలకు ఎస్.ఐ నరేందర్ రెడ్డికి ఘన వీడ్కోలు

**– సన్మానించిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, మే 30(ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని డీసీఆర్బీ విభాగంలో సబ్–ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన నరేందర్ రెడ్డికి శనివారం ఘనంగా



వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై, నరేందర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కానిస్టేబుల్‌గా తన సేవలను ప్రారంభించి ఎస్.ఐ స్థాయికి ఎదిగిన నరేందర్ రెడ్డి సుమారు 42 సంవత్సరాల పాటు నిష్కళంకంగా సేవలందించడం విశేషమని ఎస్పీ అభినందించారు. ఇంత సుదీర్ఘ సేవ సాధించడం ఓర్పు, క్రమశిక్షణ, విధి పట్ల నిబద్ధత ఉంటేనే సాధ్యమని పేర్కొన్నారు. ఆయన ప్రయాణం యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీస్ శాఖకు ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ జానయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ ఆశోక్, డీపీఓ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

## ముష్కిన్ చెరువు ఆక్రమణలపై హైడ్రా కొరడా

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి)** చెరువు అక్రమలపై హైడ్రా అధికారులు దూకుడు పెంచారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ – నార్సింగి గ్రామాల మధ్యలో ఉన్న ముష్కిన్ చెరువు హెచ్ఎండిఏ లెక్కల ప్రకారం 52.20 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువును కొందరు అక్రమార్కులు చెరువు మధ్యలో నుంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారని గతంలో అనేక సార్లు స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు రెవెన్యూ, హెచ్ఎండి అధికారులు పరిశీలించారు. ముష్కిన్ చెరువును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేసి గుడిసెలు వేశారని నిర్ధారించుకున్నారు. ముష్కిన్ చెరువు మధ్యలో నుంచి కట్టను నిర్మించి 34.21 ఎకరాలు కొట్టేసే ప్రయత్నం చేశారు. శనివారం హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాలతో హెచ్ఎండిఏ అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య జెసిబి లతో ముష్కిన్ చెరువులో ఉన్న గుడిసెలను, అక్రమ నిర్మాణాలను పూర్తిగా నేలమట్టం చేశారు.ముష్కిన్ చెరువు మొత్తం 52.20 ఎకరాలను కాపాడేందుకు హైడ్రా చర్యలు తీసుకుంది. గ్రామ రికార్డు ప్రకారం చెరువు పరిధి 52.11 ఎకరాలు ఉండగా, ఇందులో ప్రభుత్వ సుఖం 20.23 ఎకరాలు ఉంది,ఎక్సాల్ పట్టా భూమి, అక్కడ ఎలాంటి నిర్మాణలు చేపట్టరాదు నిబంధనలు ఉన్న నిబంధనలు ఉల్లంఘించి పేదల పేరిట గుడిసెలు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొట్టేసే ప్రయత్నించి చేశారు. గుడిసెలు ఖాళీ చేయాలని ఒక రెండు నెలలుగా ఇచ్చిన ఖాళీ చేయకపోవడంతో శనివారం పూర్తిగా కూల్చివేయడం వేయడం జరిగిందన్నారు.ముష్కిన్ చెరువు ఎఫ్టీఎల్ హద్దులు నిర్ణయించి, చెరువు మధ్యలో వేసిన కట్టను పూర్తిగా తొలగించి చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేశారు.

## ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాలో ఎస్ఐఆర్ ఒకటి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న వేళ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒకటని అభిప్రాయపడ్డారు. రేయింబవళ్లు ప్రతికూల ఒత్తిళు ఎదురవుతున్నప్పటికీ పూర్తి పారదర్శకతతో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నందుకు ఎన్నికల అధికారులను ప్రశంసించారు. దిల్లీలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

"15 లక్షలకు పైగా బూత్ స్థాయి ఏజెంట్లు, అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల జిల్లా, రాష్ట్ర అధ్యక్షుల పర్యవేక్షణలో 11 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు, అసిస్టెంట్ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు ఈ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను రూపొందిస్తున్నారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్నవారందరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు. వారందరూ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒక దానిని తయారుచేయడానికి ఎన్నికల సంఘానికి డిప్యూటేషన్‌పై ఉన్నారు. సీఈసీతో కలిసి పనిచేస్తున్న దేశంలోని ప్రముఖ న్యాయవాదులందరికీ, అలాగే 11 లక్షల బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లకు వందనాలు" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com